TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 89 | శనివారం 1 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# పార్లమెంట్ ఆవరణలో వినూత్న స్కిట్




- అతిథి పాత్రలో రాహుల్ గాంధీ
- ఆయన కొంత మొత్తాన్ని హుండీలో వేశారు
- పలువురు ఎంపీలు విరాళాలు

2 లో..

దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైన అయోధ్య రామాలయంవిరాళాల చోరీ విషయంలో విపక్షాలు ఆందోళనలను తీవ్రం చేస్తున్నాయి. ఈ నిరసనల్లో భాగంగానే స్వతంత్ర ఎంపీ రాజేశ్ రంజన్ (పప్పు యాదవ్) పార్లమెంట్ ఆవరణలో వినూత్న స్కిట్ ప్రదర్శించారు. కాషాయ వస్త్రాలు ధరించి, ఓ సన్యాసి వేషంలో వచ్చిన ఆయన.. పార్లమెంట్ పరిసరాల్లో కూర్చొని విరాళాలు సేకరించారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రుచి వీరా (మోరదాబాద్), అవధేశ్ ప్రసాద్ (అయోధ్య) కూడా ఈ స్కిట్‌లో నటించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అతిథి పాత్రలో కనిపించారు.



## విడాకులు మంజూరు చేస్తాం: సుప్రీం కోర్టు

జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆయన భార్య పాయల్‌కు విడాకులు మంజూరు చేస్తామని సుప్రీంకోర్టు వెల్లడించింది. తమ వివాహ బంధాన్ని పరస్పర అంగీకారంతో రద్దు చేసుకుని.. పెండింగ్‌లో ఉన్న అన్ని వివాదాలను పరిష్కరించుకోవడానికి ఇరువురు అంగీకరించడంతో ఈ తీర్పు వెలువరించింది. ఒమర్ అబ్దుల్లా.. పాయల్‌ను 1994లో వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమారులు. 2011లో ఒమర్ తన భార్య నుంచి విడిపోతున్నట్లు బహిరంగంగా ప్రకటించి.. వారి 17 ఏళ్ల వివాహ బంధానికి ముగింపు పలికారు.

2



## ఆయన దీక్ష చేయకపోతే ధర్మేంద్ర రాజీనామా సాధ్యమయ్యేది కాదు: అభిజీత్ దీప్కే

సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌తో తనకు విభేదాలు ఉన్నాయన్న వార్తలను కాక్రోచ్ జనతాపార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కొట్టిపారేశారు. నీట్ పేపర్ లీక్ ఉద్యమంలో ఆయన త్యాగాన్ని ఎన్నటికీ మర్చిపోలేమని అన్నారు. తమ మధ్య ఏకాభిప్రాయం ఉందని స్పష్టం చేశారు. జాతీయ మీడియాకు ఇచ్చిన తాజాగా ఇంటర్వ్యూలో అభిజీత్ దీప్కే ఈ వ్యాఖ్యలు చేశారు. ఆందోళన ముగింపు ప్రసంగంలో సోనమ్ వాంగ్‌చుక్ గురించి తాను ప్రస్తావించకపోవడానికి విభేదాలే కారణమన్న వాదనను అభిజీత్ తోసిపుచ్చారు. తమ మధ్య ఏకాభిప్రాయం ఉందని అన్నారు. ఆయనతో ఫోన్‌లో మాట్లాడినట్టు కూడా తెలిపారు.

2

## లక్ష్యాలను నెరవేర్చకపోతే కఠిన చర్యలు తప్పవు..



ఆయిల్ పామ్ కంపెనీలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈరోజు(శుక్రవారం) రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమావేశంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపై కీలకంగా చర్చించారు. ఆయిల్ పామ్ కంపెనీల లక్ష్యాలు, మిల్లుల నిర్మాణ పనులు తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. కంపెనీల లక్ష్యాల సాధనపై మంత్రి ఆరా తీశారు. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లుల పనులపై సమీక్షించారు.

వార్త 2లో



2

## పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమని సీఎం పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఫార్ములా-ఈ రేస్ కేసు.. 25వ తేదీకి విచారణ వాయిదా

2



ఫార్ములా–ఈ రేస్ కేసు విచారణలో భాగంగా నాంపల్లి ఏసీబీ కోర్టులో ఈరోజు(శుక్రవారం) విచారణ జరిగింది. ఈ విచారణకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు.



## భారత్‌కు జిన్‌పింగ్ రాక?.. బ్రిక్స్ సదస్సుకు హాజరయ్యే అవకాశం!

చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో భారత్‌ను సందర్శించే అవకాశమున్నట్లు దౌత్య వర్గాలు తెలిపాయి. ఢిల్లీలో సెప్టెంబర్ 12, 13 తేదీల్లో జరగనున్న బ్రిక్స్( శిఖరాగ్ర సదస్సుకు ఆయన హాజరయ్యే ఛాన్స్ ఉన్నట్టు తెలుస్తోంది.

2




## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు.. లైంగిక వేధింపులు?

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

ఢిల్లీ:

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా వివిధ పథకాలకు 4,50,988 కోట్ల రూపాయల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజన 5070 కోట్లు, ప్రధానమంత్రి కిసాన్ సన్మానిధికి 3,15,614 కోట్లు, ఖేలో ఇండియా పథకం నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ స్కీంకు 36441 కేటాయించింది. సముద్ర మంతన్ పథకానికి 84,084 కోట్ల రూపాయలు, యూని డైరెక్షనల్ ట్విన్ ట్యూబ్ టన్నుల్స్ నిర్మాణానికి 9779 కోట్ల రూపాయల కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది.



2



## లాల్‌దర్వాజా బోనాలకు..2వేల మంది సిబ్బందితో భారీ బందోబస్తు

సిటీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే లాల్ దర్వాజ బోనాల జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 2వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# విడాకులు మంజూరు చేస్తాం: సుప్రీం కోర్టు

ఇంటర్నెట్ డెస్క్:

జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆయన భార్య పాయల్‌కు విడాకులు మంజూరు చేస్తామని సుప్రీంకోర్టు వెల్లడించింది. తమ వివాహ బంధాన్ని పరస్పర అంగీకారంతో రద్దు చేసుకుని.. పెండింగ్‌లో ఉన్న అన్ని వివాదాలను పరిష్కరించుకోవడానికి ఇరువురు అంగీకరించడంతో ఈ తీర్పు వెలువరించింది.ఒమర్ అబ్దుల్లా.. పాయల్‌ను 1994లో వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమారులు. 2011లో ఒమర్ తన భార్య నుంచి విడిపోతున్నట్లు బహిరంగంగా ప్రకటించి.. వారి 17 ఏళ్ల వివాహ బంధానికి ముగింపు పలికారు. నాటి నుంచి వారు విడివిడిగా జీవిస్తున్నారు. ఆమెతో తనకు విడాకులు ఇప్పించాలని కోరుతూ 2016లో ఫ్యామిలీ కోర్టును ఒమర్ ఆశ్రయించారు. కానీ, న్యాయస్థానం దానిని తిరస్కరించింది. దీన్ని సవాల్ చేస్తూ 2023లో దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అక్కడ కూడా ఆయనకు నిరాశే మిగిలింది. దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. దీంతో గతేడాది సుప్రీం కోర్టు (రాబజూతీవఎవ జశీబతీ)ను ఆశ్రయించారు. పరస్పర అంగీకారంతో తమ వివాహ బంధాన్ని రద్దు చేసుకోవాలని అనుకుంటున్నట్లు ఇరువురు ఈ నెల మొదట్లో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం వీరికి విడాకులు మంజూరు చేస్తామంది.

# ఆయన దీక్ష చేయకపోతే ధర్మేంద్ర రాజీనామా సాధ్యమయ్యేది కాదు: అభిజీత్ దీప్కే

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌తో తనకు విభేదాలు ఉన్నాయన్న వార్తలను కాక్రోచ్ జనతాపార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కొట్టిపారేశారు. నీట్ పేపర్ లీక్ ఉద్యమంలో ఆయన త్యాగాన్ని ఎన్నటికీ మర్చిపోలేమని అన్నారు. తమ మధ్య ఏకాభిప్రాయం ఉందని స్పష్టం చేశారు. జాతీయ మీడియాకు ఇచ్చిన తాజాగా ఇంటర్వ్యూలో అభిజీత్ దీప్కే ఈ వ్యాఖ్యలు చేశారు.ఆందోళన ముగింపు ప్రసంగంలో సోనమ్ వాంగ్‌చుక్ గురించి తాను ప్రస్తావించకపోవడానికి విభేదాలే కారణమన్న వాదనను అభిజీత్ తోసిపుచ్చారు. తమ మధ్య ఏకాభిప్రాయం ఉందని అన్నారు. ఆయనతో ఫోన్‌లో మాట్లాడినట్టు కూడా తెలిపారు. నాటి ఆందోళన యువత చేపట్టారని, పోలీసు చర్యలను ఎదుర్కొన్నారని అన్నారు. కాబట్టి తన ప్రసంగంలో వారికి ధన్యవాదాలు తెలిపానని అభిజీత్ వివరించారు.'కానీ వాంగ్‌చుక్ సర్ త్యాగాన్ని మేము ఎన్నటికీ మర్చిపోలేము. ఆయన తన ప్రాణాల్ని సైతం లెక్క చేయక 26 రోజుల పాటు ఆమరణ దీక్ష చేశారు. తన ప్రాణాల్ని పణంగా పెట్టి జాతి అంతరాత్మను జాగృతం చేశారు. యువత వీధుల్లోకి వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నించేలా చేశారు. ఆయన ఆమరణ దీక్ష చేయకుంటే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా సాధ్యమయ్యేదే కాదు' అని అన్నారు. ఆమరణ దీక్షను ముగించాలని తాను వ్యక్తిగతంగా ఎన్నోసార్లు చెప్పానని చెప్పారు.కేంద్ర మంత్రుల సమక్షంలో వాంగ్‌చుక్ దీక్షను విరమించడం విచారం కలిగించిందా అన్న ప్రశ్నకు అలాంటిదేమీ లేదని అభిజీత్ బదులిచ్చారు. ఆసుపత్రిలో వాంగ్‌చుక్‌ను కలిసేందుకు తనను అనుమతించకుండా, కేంద్ర మంత్రులకు ఆ అవకాశం కల్పించినందుకు అసంతృప్తి కలిగిందని చెప్పారు. ఇతర సీజేపీ సభ్యులతో పాటు ప్రతిపక్ష నాయకులను కూడా వాంగ్‌చుక్‌ను కలిసేందుకు అనుమతించలేదని అన్నారు. ఒక రకంగా చూస్తే కేంద్రం వాంగ్‌చుక్‌ను కిడ్నాప్ చేసినట్టేనని వ్యాఖ్యానించారు. అయితే, వాంగ్‌చుక్ తన దీక్షను విరమించారని తెలిసి ఊపిరి పీల్చుకున్నట్టు దీప్కే తెలిపారు. దేశ భవిష్యత్తుకు ఆయన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. సీజేపీకి రాజకీయ పార్టీగా మారే ఉద్దేశం లేదని మరోసారి చెప్పారు. రాజకీయంగా ఒత్తిడి తెచ్చే ప్రషర్ గ్రూప్‌గా మాత్రమే కొనసాగుతామని అన్నారు. ప్రభుత్వంలో జవాబుదారీతనం తేవడమే తన లక్ష్యమని అన్నారు. తాను రాజకీయ నాయకుడిగా మారనని కూడా చెప్పారు. నేటి పరిస్థితుల్లో అర్థవంతమైన మార్పులు ప్రజా ఉద్యమాలతోనే సాధ్యమని చెప్పారు.

# భారత్‌కు జిన్‌పింగ్ రాక?.. బ్రిక్స్ సదస్సుకు హాజరయ్యే అవకాశం!

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో భారత్‌ను సందర్శించే అవకాశమున్నట్లు దౌత్య వర్గాలు తెలిపాయి. ఢిల్లీలో సెప్టెంబర్ 12, 13 తేదీల్లో జరగనున్న బ్రిక్స్( శిఖరాగ్ర సదస్సుకు ఆయన హాజరయ్యే ఛాన్స్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ పర్యటన ఖరారైతే.. 2020లో గల్వాన్ లోయలో భారత్-చైనా సైన్యాల మధ్య జరిగిన ఘర్షణ అనంతరం జిన్‌పింగ్ భారత్‌కు రావడమిదే తొలిసారి కానుంది.జిన్‌పింగ్ చివరిసారిగా 2019 అక్టోబర్‌లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత తూర్పు లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ(ాూజ) వెంబడి నెలకొన్న ఉద్రిక్తతలు, గల్వాన్ ఘర్షణలతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో సరిహద్దు సమస్యల పరిష్కారం కోసం సైనిక, దౌత్య స్థాయిలో పలు దఫాలుగా చర్చలు కొనసాగుతున్నాయి. చైనా అధ్యక్షుడి పర్యటనకు ముందు ఇరు దేశాల మధ్య దౌత్య చర్చలు మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందని సమాచారం. ఈ మేరకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ త్వరలో చైనాలో పర్యటించే అవకాశాలూ కనిపిస్తున్నాయి. అలాగే భారత్-చైనా సరిహద్దు వ్యవహారాలపై వర్కింగ్ మెకానిజం ఫర్ కన్సల్టేషన్ అండ్ కోఆర్డినేషన్(ఔవీజజ) సమావేశం కూడా జరగనున్నట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి.ఈ మేరకు సరిహద్దు వివాదంపై ప్రత్యేక ప్రతినిధుల మధ్య త్వరలో సమావేశం నిర్వహించే అవకాశముంది. సరిహద్దు సమస్యల పరిష్కారానికి కొత్త నిపుణుల బృందం, వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటుచేయాలని ఇటీవల ఇరు దేశాలు అంగీకరించిన నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరిచుకుంది. జిన్‌పింగ్ భారత పర్యటన ఖరారైతే.. బ్రిక్స్ సదస్సు సందర్భంగా భారత్, చైనా నాయకుల మధ్య ద్వైపాక్షిక సమావేశం జరిగే అవకాశముంది. సరిహద్దు వివాదం, ప్రాంతీయ భద్రత, ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక సహకారం వంటి కీలకాంశాలు చర్చకు రావచ్చు. అయితే.. జిన్‌పింగ్ భారత పర్యటనపై ఇప్పటివరకు ఇటు ఢిల్లీ గానీ, అటు బీజింగ్ గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటనా విడుదల చేయలేదు.

# లక్ష్యాలను నెరవేర్చకపోతే కఠిన చర్యలు తప్పవు..

### ఆయిల్ పామ్ కంపెనీలకు తుమ్మల ఆదేశాలు

హైదరాబాద్,
: ఆయిల్ పామ్ కంపెనీలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈరోజు(శుక్రవారం) రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమావేశంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపై కీలకంగా చర్చించారు. ఆయిల్ పామ్ కంపెనీల లక్ష్యాలు, మిల్లుల నిర్మాణ పనులు తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. కంపెనీల లక్ష్యాల సాధనపై మంత్రి ఆరా తీశారు. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లుల పనులపై సమీక్షించారు.మిల్లుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రైతులకు అందుతున్న సేవలపై అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ లక్ష్యాలను ఆయిల్ పామ్ కంపెనీలు తప్పనిసరిగా సాధించాలని స్పష్టం చేశారు. లక్ష్యాలు నెరవేర్చని కంపెనీలపై కఠిన చర్యలు తప్పవని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు.

# పార్లమెంట్ ఆవరణలో వినూత్న స్కిట్

## అతిథి పాత్రలో రాహుల్ గాంధీ ఆయన కొంత మొత్తాన్ని హుండీలో వేశారు పలువురు ఎంపీలు విరాళాలు




దిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైన అయోధ్య రామాలయంవిరాళాల చోరీ విషయంలో విపక్షాలు ఆందోళనలను తీవ్రం చేస్తున్నాయి. ఈ నిరసనల్లో భాగంగానే స్వతంత్ర ఎంపీ రాజేశ్ రంజన్ (పప్పు యాదవ్) పార్లమెంట్ ఆవరణలో వినూత్న స్కిట్ ప్రదర్శించారు. కాషాయ వస్త్రాలు ధరించి, ఓ సన్యాసి వేషంలో వచ్చిన ఆయన.. పార్లమెంట్ పరిసరాల్లో కూర్చొని విరాళాలు సేకరించారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రుచి వీరా (మోరదాబాద్), అవధేశ్ ప్రసాద్ (అయోధ్య) కూడా ఈ స్కిట్‌లో నటించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అతిథి పాత్రలో కనిపించారు. ఆయన కొంత మొత్తాన్ని హుండీలో వేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ కూడా తమ వంతుగా విరాళాలు ఇచ్చారు. అలా పలువురు ఎంపీలు ఇచ్చిన విరాళాలతో ఆ సన్యాసి ఉడాయిస్తాడు. అది గమనించిన ఎంపీలు అతడిని పట్టుకొన్ని దేహశుద్ధి చేసినట్లు నటిస్తారు. అక్కడితో స్కిట్ ముగుస్తుంది. దీనిపై సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ మాట్లాడుతూ..“ ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన అయోధ్య రామాలయంలో విరాళాల చోరీ జరిగింది. దీనిపై చర్చ చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. ఇన్నాళ్లూ నీట్ పేపర్ లీక్ అంశంపై ఉభయసభల్లోనూ ఆందోళనలు రేగడంతో ఈ విషయం చర్చకు రాలేదు. దీనిపై చర్చ చేపట్టాలని నేను కూడా పార్లమెంట్ ప్రారంభమైన రోజు నుంచి నోటీసులు ఇస్తూనే ఉన్నాను. కానీ, ప్రభుత్వం నుంచి స్పందన లేదు. అందుకే, పప్పు యాదవ్ ఆలోచనతో ఈ స్కిట్ చేశాం” అని అన్నారు. లోక్‌సభలో పప్పు యాదవ్ కాషాయ వస్త్రధారణ అందరి దృష్టిని ఆకర్షించింది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా ఒకింత అసహనం వ్యక్తం చేశారు. సభకు ఇలా రావడం సరికాదన్నారు. ఆయన పేరు ప్రస్తావించకుండానే 'సభకు విభిన్న వేషధారణలతో వచ్చే సభ్యులకు..' అంటూ మందలించారు.

# ఫార్ములా-ఈ రేస్ కేసు.. 25వ తేదీకి విచారణ వాయిదా

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఫార్ములా-ఈ రేస్ కేసు విచారణలో భాగంగా నాంపల్లి ఏసీబీ కోర్టులో ఈరోజు(శుక్రవారం) విచారణ జరిగింది. ఈ విచారణకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు. ఏసీబీ కోర్టు నోటీసులతో తొలిసారిగా విచారణకు కేటీఆర్, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి హాజరయ్యారు. ఫార్ములా-ఈ రేస్ కేసులో ఇప్పటికే ాూజదీ చార్జ్‌షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.కార్ రేస్‌తో ఎవీణూకు రూ.54.88 కోట్ల నష్టం జరిగిందని చార్జ్‌షీట్‌లో ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. కేటీఆర్, ఐఏఎస్ అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఖీజుూ కంపెనీని నిందితులుగా ఏసీబీ అధికారులు ఈ కేసులో చేర్చారు. ఛార్జ్‌షీట్ ధాఖలు చేసిన తర్వాత మొదటి కేసును న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ ఛార్జ్‌షీట్‌ను పరిగణలోకి తీసుకున్నామని కోర్టు తెలిపింది. తదుపరి ఈ కేసులో ట్రయల్ మొదలు పెట్టనుంది. తదుపరి విచారణను ఆగస్టు25వ తేదీకి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. కేటీఆర్ లక్ష పూచీకత్తు , 2 షూరిటీస్ సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది.

# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు.. లైంగిక వేధింపులు?

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. మాజీ ఎమ్మెల్యే కాంతారావు.. తనను లైంగికంగా వేధించారని ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు వివరాల మేరకు.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు.. తనను వివాహం చేసుకుంటానని నమ్మించి మోసం చేశారని బాధితురాలు పంజాగుట్ట పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. యూట్యూబ్ చానెల్ పేరుతో ప్లాట్‌కు పిలిపించి వేధించారని పేర్కొంది. ఇదే సమయంలో కాంతారావు.. తన ప్రైవేటు ఫొటోలతో బ్లాక్ మెయిల్ చేస్తున్నారని యువతి ఆరోపించింది. అలాగే, రియల్ ఎస్టేట్ పేరుతో తన వద్ద నాలుగు లక్షలు తీసుకుని మోసం చేశారని కూడా ఫిర్యాదులో పేర్కొంది. దీంతో, బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు ఈనెల 26న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. ఇదిలా ఉండగా.. పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసిన నేపథ్యంలో రేగా కాంతారావు.. తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని పిటిషన్ చేశారు. దీంతో, తెలంగాణ హైకోర్టు నేడు విచారణ చేపట్టనుంది.

# పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమని సీఎం పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. ప్రజాజీవితంలో ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన మరణం బాధాకరమని



పేర్కొన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. ప్రజల కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన నాయకుడి మరణం ఈ సమాజానికి తీరని లోటని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో ఆ కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# లాల్‌దర్వాజా బోనాలకు..2వేల మంది సిబ్బందితో భారీ బందోబస్తు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

సిటీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే లాల్ దర్వాజ బోనాల జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 2వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, జేబు దొంగతనాల నివారణకు షీ టీమ్స్, 24 గంటల క్రైం విభాగం నిఘా పెట్టారు. ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా



అన్ని ఏర్పాట్లు చేశారు ఆలయ కమిటీ సభ్యులు, పోలీసులు. లాల్ దర్వాజ బోనాలకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. బోనాల ఉత్సవాలకు 2వేలమంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఆటంకం లేకుండా ప్రశాంతంగా జరిగేలా చూస్తామన్నారు సీపీ సజ్జనార్. లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళీ ఆలయంలో శిఖర పూజ, ధ్వజారోహణలో పాల్గొన్న సజ్జనార్ భద్రతా ఏర్పాట్లను వివరించారు.

# పార్టీతో పనిలేదుప్రతి అర్హత కుటుంబానికి ఇందిరమ్మ సొంతఇల్లు... అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

ఇది కేవలం పథకం కాదు – గౌరవంతో జీవించే హక్కు..
నిరుపేదలకు భరోసా ఇందిరమ్మ ఇల్లు...
కప్పు లేని గుడిసెలకు ఆశ్రయమిచ్చి ప్రతి పేదవాడి కళ్ళలో ఆనందం నింపే ఇందిరమ్మ ఇల్లు...!!
ఆత్మగౌరవ ప్రతీక




కేవలం ఇటుకల నిర్మాణం కాదు, నిరుపేద కుటుంబానికి దక్కిన ఆత్మగౌరవప్రతిక ఇందిరమ్మ ఇల్లు..!!ఎన్నో ఏళ్ల కలల సహకారం ఇందిరమ్మ ఇల్లు..సొంతింటి కల సహకారమై ప్రతి పేదల ముఖంలో చిరునవ్వులు పూయించే సువర్ణ అవకాశం ప్రజా ప్రభుత్వం చేస్తుంది..!!
ఇది ప్రజా ప్రభుత్వం ఇది ప్రజల ప్రభుత్వం..
ఇందిరమ్మ రాజ్యం.. ఇంటింటా సౌభాగ్యం..
ప్రతి పేద వాడి ముఖంలో చిరునవ్వులు చూడాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..!!
జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్
జై సోని అమ్మ
జై జై రాహుల్ అన్న
జయహో రేవంతన్న
కొండా దంపతుల నాయకత్వం వర్ధిల్లాలి..
మీ.. సిలివేరు అనిల్
యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు





గ్రామీణ తెలంగాణ అభివృద్ధి, సామాజిక భద్రత, మౌలిక వసతుల బలోపేతమే మా ప్రభుత్వ లక్ష్యం. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సమీక్షలో తలసేమియా, సికిల్‌సెల్ ఎనిమియా బాధితులకు ఆగస్టు 15 నుంచి సామాజిక భద్రతా పింఛన్లు అందించాలని ఆదేశించాను. వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులతో పాటు అర్హులైన ప్రతి కుటుంబానికి పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించాను. దివ్యాంగులు మరణించిన వెంటనే వారి జీవిత భాగస్వామికి పింఛన్ మంజూరులో ఎలాంటి జాప్యం ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశాను.ప్రతి గ్రామానికి తారు రోడ్డు, ప్రతి పంచాయతీకి సొంత భవనం ఉండేలా ప్రణాళికలు అమలు చేయాలని, మండల స్థాయిలో చేపట్టే అన్ని అభివృద్ధి పనుల పర్యవేక్షణ బాధ్యతను ఎంపీడీవోలకు అప్పగించాలని ఆదేశించాను. ప్రతి 45 రోజులకు మండల పరిషత్ సమావేశాలు నిర్వహించి ప్రజాప్రతినిధులు, సర్పంచుల భాగస్వామ్యంతో గ్రామాల సమస్యలకు వేగంగా పరిష్కారం చూపే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించాను.సంక్షేమాన్ని మరింత విస్తరించడంతో పాటు గ్రామీణ మౌలిక వసతులను బలోపేతం చేస్తూ, పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజల జీవితాల్లో శాశ్వతమైన మార్

## పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపట్ల మంత్రి సీతక్క సంతాపం



నిన్నటి రోజున ఉద్యమ నాయకులు మాజీ సివిల్ సప్లైయి రాష్ట్ర చైర్మన్ ఉ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారు గుండెపోటు తో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ రాత్రి 12.51 నిముషాలకు అయన మృతి చెందారు అయన మరణం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ఉ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి డా. దనసరి అనసూయ సీతక్క గారు సంతాపం వ్యక్తం చేశారు. ప్రజా జీవితంలో ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా మంత్రి స్మరించుకున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి గారి మరణం బాధాకరమని పేర్కొన్న మంత్రి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు...

ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలో పదవి విరమణ పొందుతున్న సాంఘిక సంక్షేమ శాఖ మరియు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి నూసీత శ్రీధర్ గార్ల పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని నుషిత మేడం గారికి గజమాల శాలువాతో సత్కరిస్తున్న




తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లా శ్రీనివాస్ మానిటరీ కమిటీ మెంబర్ మల్లికార్జున్ మరియు ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు పూడూరు చిన్నయ్య మరియు వేణుగోపాల్ తదితరులు పాల్గొని మేడం గారిని ఘనంగా సత్కరించారు

రాష్ట్ర వైస్ చైర్మన్ మల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో 40 సంవత్సరాలుగా వివిధ హోదాలలో సాంఘిక సంక్షేమ శాఖ లో విధులు నిర్వహించి ఎంతోమంది దళిత విద్యార్థులకు విద్యార్థినులకు విద్యాబుద్ధులు నేర్పించి సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించు ప్రపంచ మేధావులు నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు భారత దేశ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ జన్మదినాలు మరియు వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి రాబోయే అధికారులకు ఆదర్శంగా నిలిచారు అని కొనియాడారు

## ప్రజలకు విజ్ఞప్తి

ఆగస్టు 3 వరకు కొనసాగుతున్న ూ×= (ూజూవఎఙుశ్రీ ×త్వఅంఱజవ =వఱఅంఱశీఅ) కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.
ప్రతి ఓటరు తమ ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు ఎన్యూమరేషన్ (జుఅబఎవతీఫ్ఱశీఅ) ఫారమ్‌ను తప్పనిసరిగా సమర్పించాలని మనవి చేస్తున్నాము. అలాగే అవసరమైతే సంబంధిత క్లెయిమ్/అభ్యంతర దరఖాస్తులను కూడా గడువు ముగియకముందే సమర్పించాలి.





ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవడం మనందరి బాధ్యత.
ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ముఖ్యంగా నాచారం ప్రాంత ప్రజలతో పాటు ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ (జుఅబఎవతీఫ్ఱశీఅ) ఫారమ్‌ను సకాలంలో సమర్పించి, తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని హృదయపూర్వక విజ్ఞప్తి చేస్తున్నాము.
-- హెచ్. ఆర్. మోహన్
అధికార ప్రతినిధి
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ూజజ) దళిత విభాగం

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంస్థ.. రాఘవ కన్ స్ట్రక్షన్స్ పై ఎన్‌హెచ్‌ఆర్సీ సీరియస్

రెవెన్యూ శాక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంస్థ రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై ఎన్‌హెచ్‌ఆర్సీ సీరియస్ అయింది. రాజేంద్రనగర్‌లోని మానస హిల్స్ అక్రమ మైనింగ్ విషయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి సంస్థపై జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అనుమతులు లేకుండా అన్ని తవ్వ కాలు ఎలా చేశారు? సామాన్య ప్రజలకు ఓ చట్టం, మంత్రి సంస్థలకు ఓ చట్టం ఉంటుందా? అని సూటిగా ప్రశ్నించింది. దీనిపై ఎంఎండీఆర్ చట్టం కింద చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సూచింది. రెవెన్యూ, గనుల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, హెచ్ఎండీఏ ఎందుకు మౌనంగా ఉన్నాయి? 8 వారాల్లో చర్యలు తీసుకోవా లని కేంద్ర బొగ్గు గనుల శాఖకు ఆదేశాలు జారీ చేసింది.

# రెండు తరాల తెలంగాణ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి:డాక్టర్ పిడమర్తి రవి

సెప్టెంబర్ 16న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో రెండు తరాల ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఈరోజు షాద్నగర్ ,జడ్చర్ల, మహబూబ్నగర్,పరిగి,వికారాబాద్, చేవెళ్ల నియోజకవర్గం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969 2009 ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అత్యంత కీలకంగా పనిచేసిన ఉద్యమకారులను గుర్తించి వారికి రావలసిన ప్రభుత్వ పథకాలు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడం కోసం సెప్టెంబర్ 16న ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనం భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తెలంగాణ ఉద్య మకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. తెలంగాణలో ఉద్యమకారులకు 250 గజాల స్థలం,పింఛన్, గుర్తింపు కార్డు ఇవ్వాలని తెలంగాణ









రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపు కోసం ఏర్పాటు చేసిన కేకే కమిటీ నిర్దిష్ట సమయానికి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి 2020 గజాల స్థలం మీద పథకాలు అమలు చేయాలని ప్రధాన డిమాండ్తో రెండు తారాల తెలంగాణ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనం నిర్వహిస్తున్నామని పిడమర్తి రవి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ఎఎ రహీమ్, దిలీప్, బోరెల్లి సురేష్, రవి, శ్యాంసుందర్ రెడ్డి,మిట్ట యాదయ్య, లక్ష్మణ్, నాచ శ్రీనివాస్ యాదవ్, బోర్ర సురేష్, గడ్డమీది గోపాలకృష్ణ, అన్వర్, నక్క రమేష్, తాండూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్ములా ఈ-కార్ రేసు కేసు..విచారణ ఆగస్టు 25కు వాయిదా

ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో నాంపల్లి ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం లో శుక్రవారం జరిగిన విచారణ ముగిసింది. కేసు తదుపరి విచారణను ఆగస్టు 25కు వాయిదా వేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసులో ఏ-1గా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఏ-2గా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ-3గా ఉన్న హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. విచారణ సందర్భంగా కేటీఆర్‌కు రూ.1 లక్ష పూచీకత్తుతో పాటు ఇద్దరు షూరిటీలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. అనంతరం కేటీఆర్‌తో పాటు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి కూడా రూ.1 లక్ష పూచీకత్తు సమర్పించినట్లు సమాచారం.ఫార్ములా ఈ-కార్ రేసు నిర్వహణ, ట్రాక్ నిర్మాణం, ఇతర ఖర్చుల పేరిట హెచ్ఎండీఏకు రూ.55 కోట్లకు పైగా నష్టం జరిగినట్లు ఏసీబీ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. అధికారిక రికార్డులు లేకుండా ఖర్చులు చేసి ఆడిట్ ప్రక్రియను తప్పించేందుకు ప్రయత్నించినట్లు ఆరోపించింది. అలాగే మూడు సీజన్లకు సంబంధించిన ఖర్చులను ఒకే రేసుకు సంబంధించినవిగా చూపించి, కేబినెట్ ఆమోదం తీసుకోకుండా నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు చేసింది.ఫార్ములా ఈ-రేసు నిర్వహణలో అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పేర్కొంటూ ఏసీబీ ఈ కేసును నమోదు చేసింది. ఈ కేసులో కేటీఆర్‌ను ప్రధాన నిందితుడిగా పేర్కొంటూ మార్చి 23న 77 పేజీల ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఛార్జ్‌షీట్‌లో మొత్తం 14 మంది సాక్షుల వివరాలను పొందుపరిచింది. ఛార్జ్‌షీట్‌ను కోర్టు పరిగణనలోకి తీసుకున్న నేపథ్యంలో, తదుపరి దశలో కేసు ట్రయల్ ప్రారంభం కానుంది.

అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం..**

# ఉద్యమాలే ప్రజాస్వామ్యానికి రక్షణ కవచం





భారతదేశ చరిత్రను ఒక్కసారి తిరగేస్తే ఒక విషయం స్పష్టంగా కనిపిస్తుంది. దేశంలో ఎప్పుడు పెద్ద మార్పులు వచ్చినా.. సామాజిక సంస్కరణలు చోటు చేసుకున్నా.. ప్రజాస్వామ్య విలువలు ప్రమాదంలో పడినప్పుడు వాటిని కాపాడేందుకు ముందుకు వచ్చినా.. ప్రతి సందర్భంలో విద్యార్థి సమాజం కీలక పాత్ర పోషించింది. యువతలోని ఆవేశం, ఆలోచన, ఆదర్శం, సమాజం పట్ల బాధ్యత.. ఇవన్నీ కలిసినప్పుడే విద్యార్థి ఉద్యమాలు రూపుదిద్దుకుంటాయి. అందుకే విద్యార్థి ఉద్యమాలు కేవలం కళాశాలల గోడల మధ్య జరిగే నిరసనలు కావు. అవి దేశ భవిష్యత్తును నిర్దేశించే శక్తులు. విద్యార్థి అంటే కేవలం పరీక్షలు రాసే వ్యక్తి కాదు. రేపటి పౌరుడు. రేపటి శాస్త్రవేత్త. రేపటి ఉపాధ్యాయుడు. రేపటి న్యాయమూర్తి. రేపటి పరిపాలకుడు. రేపటి ప్రజాప్రతినిధి. అలాంటి విద్యార్థి తన భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని భావించినప్పుడు ఉద్యమం చేయడం సమాజం పట్ల అతని బాధ్యత కూడా. భారతదేశంలో స్వాతంత్ర్య ఉద్యమం నుంచి మొదలుకొని నేటి వరకు విద్యార్థుల పాత్ర అత్యంత కీలకంగా నిలిచింది. మహాత్మా గాంధీ ఇచ్చిన పిలుపుకు స్పందించి వేలాది మంది విద్యార్థులు తమ చదువులను పక్కనపెట్టి స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) కాలంలో ప్రజాస్వామ్య హక్కులు కాలరాసినప్పుడు కూడా విద్యార్థులే ముందుండి పోరాడారు. తెలంగాణ చరిత్రలో కూడా విద్యార్థుల పాత్రను విస్మరించలేం. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో విశ్వవిద్యాలయాలు ఉద్యమ కేంద్రాలుగా మారాయి. వేలాది మంది విద్యార్థులు తమ చదువులు, ఉద్యోగ అవకాశాలను పక్కనపెట్టి రాష్ట్ర సాధన కోసం పోరాటం చేశారు. వారి త్యాగాలు, ఆవేదన, పోరాట పటిమ లేకపోయి ఉంటే తెలంగాణ ఆవిర్భావ చరిత్ర మరోలా ఉండేదనే విషయాన్ని ఎవరూ ఖండించలేరు. +వశీస్త్రతీఖుజూష్త్రఅఎ=వటవతీవఅఎవఇటీవలి కాలంలో దేశాన్ని తీవ్రంగా కలవరపరిచిన అంశం పోటీ పరీక్షల పేపర్ లీకేజీలు. ముఖ్యంగా నీట్, ఇతర జాతీయ స్థాయి పరీక్షల్లో చోటుచేసుకున్న లీకేజీలు లక్షలాది మంది విద్యార్థుల ఆశలను దెబ్బతీశాయి. ఒక విద్యార్థి పోటీ పరీక్ష కోసం రెండు, మూడు, నాలుగు సంవత్సరాలు శ్రమిస్తాడు. రోజుకు పది గంటలు, పన్నెండు గంటలు చదువుతాడు. కుటుంబం అప్పులు చేసి కోచింగ్‌కు పంపిస్తుంది. తల్లిదండ్రులు తమ జీవిత పొదుపులన్నీ పిల్లల చదువుల కోసం ఖర్చు చేస్తారు. చివరకు పరీక్ష రాసే సమయానికి ప్రశ్నపత్రం ముందే బయటకు వచ్చిందని తెలిసినప్పుడు ఆ విద్యార్థి మనసులో కలిగే వేదనను మాటల్లో చెప్పలేం. పేపర్ లీకేజీ అంటే కేవలం ఒక పరీక్ష రద్దు కావడం కాదు. అది లక్షలాది మంది విద్యార్థుల కష్టం మీద నీళ్లు చల్లడం. నిజాయితీగా చదివిన విద్యార్థికి అన్యాయం చేయడం. ప్రతిభను అవమానించడం. దేశ విద్యా వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయడం. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు దేశవ్యాప్తంగా నిరసనలకు దిగారు. ఢిల్లీతో పాటు పలు రాష్ట్రాల్లో శాంతియుత ఆందోళనలు నిర్వహించారు. పరీక్షా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకంగా ఢిల్లీలో నిర్వహించిన 'చలో పార్లమెంట్' కార్యక్రమం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వేలాదిమంది విద్యార్థులు ఒకే వేదికపై చేరి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పోలీసులు అడ్డుకున్నా.. లాఠీచార్జీలు చేసినా.. గాయాలైనా.. వెనక్కి తగ్గకుండా ప్రజాస్వామ్యబద్ధంగా తమ నిరసనను కొనసాగించారు. వారి డిమాండ్లు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కావు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, విద్యార్థుల కష్టానికి న్యాయం జరగాలని. విద్యార్థి ఉద్యమాలను అణచివేయడం సమస్యకు పరిష్కారం కాదు. వారి మాట వినడం, వారి ఆందోళనలను అర్థం చేసుకోవడం, వ్యవస్థలోని లోపాలను సరిదిద్దడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఎంత ముఖ్యమో.. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పే బాధ్యత కూడా అంతే ముఖ్యమైనది. ప్రజాస్వామ్యంలో శాంతియుత ఉద్యమాలు వ్యవస్థకు శత్రువులు కావు. అవే ప్రజాస్వామ్యానికి రక్షణ కవచం. ప్రజల సమస్యలు అధికారుల చెవికి చేరే మార్గం ఉద్యమాలే. ప్రజాస్వామ్యం బలపడాలంటే ప్రశ్నించే స్వరం బలంగా ఉండాలి. ఆ స్వరాన్ని అణచివేయడం కాదు.. ఆలకించడం పాలకుల ధర్మం. విద్యార్థి ఉద్యమాలు రాజకీయాల కోసం కాదు.. విద్యార్థుల భవిష్యత్తు కోసం సాగుతాయి. అవి విధ్వంసాన్ని కాదు.. సంస్కరణలను కోరుకుంటాయి. నేడు దేశానికి అవసరమైనది కేవలం కొత్త విశ్వవిద్యాలయాలు, కొత్త భవనాలు, కొత్త పథకాలు మాత్రమే కాదు. విద్యార్థుల్లో నమ్మకం పెంచే విద్యా వ్యవస్థ. ప్రతిభకు గౌరవం ఇచ్చే పరీక్షా విధానం. నిజాయితీని ప్రోత్సహించే పాలన. విద్యార్థులు ఐక్యంగా, బాధ్యతాయుతంగా, రాజ్యాంగబద్ధంగా పోరాడినప్పుడల్లా సమాజంలో మార్పు వచ్చింది. ప్రజాస్వామ్యం బలపడింది. సంస్కరణలు చోటుచేసుకున్నాయి. అందుకే విద్యార్థి ఉద్యమాలను అడ్డుకునే ప్రయత్నం చేయడం కన్నా.. వాటి వెనుక ఉన్న ఆవేదనను అర్థం చేసుకుని పరిష్కార మార్గాలను అన్వేషించడం పాలకుల కర్తవ్యం. ఏ దేశమైనా తన విద్యా వ్యవస్థపైనే నిలబడుతుంది. విద్యార్థులు పరీక్షా వ్యవస్థను విశ్వసించలేని పరిస్థితి ఏర్పడితే అది కేవలం విద్యా రంగానికి మాత్రమే కాదు.. దేశ భవిష్యత్తుకే ప్రమాదం. ప్రతి పేపర్ లీకేజీ వెనుక ఒక విద్యార్థి కల ఛిద్రమవుతుంది. ప్రతి అవకతవక వెనుక ఒక కుటుంబం ఆశలు కూలిపోతాయి. అందుకే ప్రభుత్వం ప్రతి ఆరోపణను అత్యంత బాధ్యతతో తీసుకోవాలి. పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి దోషులను శిక్షించాలి. పరీక్షా వ్యవస్థను రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా, సాంకేతికంగా మరింత బలోపేతం చేయాలి. విద్యార్థి ఉద్యమాలంటే కొందరు రాజకీయ కోణంలో మాత్రమే చూస్తుంటారు. కానీ చరిత్ర చెబుతున్న నిజం వేరే.

# మార్కెట్లోకి న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్

## ఆవిష్కరించిన రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అనంతపురం : అనంతపురం ఆర్ ఎఫ్ రోడ్ లోని శివ సాయి హెూండా షోరూంలో ఇటీవల హెూండా సంస్థ రూపొందించిన న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ సరికొత్త ద్విచక్ర మోడల్స్ ను రాష్ట్ర రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %ొ% యువతకు నచ్చే విధంగా హెూండా సంస్థ వాహనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శివ సాయి హెూండా సంస్థ 21 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవలు అందించి ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో 21 వ వార్షికోత్సవం సందర్భంగా తీసిన లక్కీ డ్రా లో సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లికి చెందిన వంశీకృష్ణకు లక్కీ డ్రాలో లభించిన ఆపిల్ మొబైల్ ను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ నేపథ్యంలో శివ సాయి హౌండా అధినేత మల్లికార్జున





మాట్లాడుతూ వాహనదారులకు శివ సాయి హెూండా రెండు దశాబ్దాలుగా సేవలందించి ఆదరణ పొందామని చెప్పారు. భవిష్యత్తులోనూ నాణ్యమైన నమ్మకమైన సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వీర్రాజు, సిటీ యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్ శివ సాయి హెూండా సేల్స్ మేనేజర్ శేషాద్రి, సర్వీస్ మేనేజర్ షఫీ, టాటా గోల్డ్ ఇన్చార్జ్ రావు, శివ సాయి హెూండా అకౌంటెంట్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చులతో సతమతం

## అయోమయంలో 58 శాతం కుటుంబాలు వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్

న్యూఢిల్లీ :

**పెరిగిన ధరలు, ఖర్చులతో దేశంలోని సగంపైగా కుటుంబాలు సతమతం అవుతోన్నాయి. ఖర్చులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదని 58 శాతం కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయని వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్‌లో తెలిపింది. వినియోగదారులు ట్రెండ్స్‌ను పరిశోధించే ఈ గ్లోబల్ రీసెర్చ్ సంస్థ 6,000పైగా కుటుంబాల అభిప్రాయాలతో.. ఖర్చా 3.0 అనే అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారతీయుల కుటుంబాల సగటు వ్యయాలు 14 శాతం పెరిగి రూ.56,135కు చేరింది. ఇది ఆదాయం కంటే ఎక్కువని వెల్లడించింది. 2022లో సగటు త్రైమాసిక ఖర్చులు సుమారు రూ.42,000గా ఉన్నాయి.**

గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలు, తక్కువ ఆదాయాలు గల వర్గాలు ఖర్చులలో ఏకంగా 18 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. అదే విధంగా నగరాల్లోని ఉన్నత ఆదాయ కుటుంబాల్లో కూడా త్రైమాసిక ఖర్చులలో 15 శాతం పెరుగుదల నమోదయ్యింది. భారతీయ కుటుంబాల్లో గత మూడేళ్లలో ఆర్థిక ఒత్తిడి విపరీతంగా పెరిగింది. వినియోగదారులు అవసరమైన ఖర్చులను, రుణ బాధ్యతలను సమతుల్యం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. "ఖర్చులు పెరుగుతున్న నగర, గ్రామీణ ప్రాంతాల్లో చాలా కుటుంబాలు అవసరమైన వస్తువులు, పొదుపు, రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. వినియోగదారులు తమ ఎంపికలలో మరింత జాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాండ్‌లకు ఇది ఒక కీలక సమయం. వారు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరసమైన, అవసరమైన, బాధ్యతాయుతమైన విలువను అందించే విధంగా తమ వ్యూహాలను రూపొందించాలి." అని వరల్డ్‌ప్యానల్ బై న్యూమరేటర్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ కె రామకృష్ణన్ అన్నారు. దేశంలోని 58 శాతం కంటే ఎక్కువ గృహాలు ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయని తమ రిపోర్ట్‌లో తేలిందన్నారు. ఇది గత సంవత్సరం 38 శాతంతో పోల్చితే చాలా ఎక్కువన్నారు. కేవలం 17 శాతం కుటుంబాలు మాత్రమే సౌకర్యవంతంగా జీవిస్తున్నాయన్నారు. మిగిలినవారు ఏదో విధంగా ఖర్చులను నిర్వహిస్తున్నాయన్నారు. బడ్జెట్‌లు కుంచించుకుపోతుండటంతో భారతీయ వినియోగదారులు తమ ఖర్చులను ప్రాథమిక అవసరాలపై కేంద్రీకరిస్తున్నారన్నారు. సుమారు 80 శాతం మంది అవసరమైన కిరాణా సామాగ్రిని మాత్రమే కొంటున్నట్లు తెలిపారు. చాలా మంది చౌకైన బ్రాండ్‌లకు మారుతున్నారు. ఆకస్మిక కొనుగోళ్లను తగ్గిస్తున్నారన్నారు.



అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# పేపర్‌పై 18 శాతం జిఎస్‌టి అనుచితం

## కాగితం విలాస వస్తువు కాదు

## తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆందోళన

బిజినెస్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం కాగితంపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వేసిందని.. ఇది అనుచితమని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్జీ అన్నారు. పేపర్ విలాస వస్తువు కాదని.. ఇది అత్యవసర వస్తువని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ సహా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. దీనిపై ఇటీవల జిఎస్‌టిని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ.70, జిఎస్‌టి ఐదు శాతం కలిపితే రూ.73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జిఎస్‌టి అయితే రూ.82.60 అవుతుందన్నారు. కిలోపై అదనంగా 12 శాతం భారం పడనుందన్నారు. నూతన జిఎస్‌టితో నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. దేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. కాగితంపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు -- కురుమ కార్పొరేషన్ ఏర్పాటుపై కీలక చర్చ.

హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు, కురుమ సంఘం రాష్ట్ర చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ శ్రీ ఎగ్గే మల్లేశం గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి శాలువాతో ఘనంగా సన్మానం చేసి, కురుమ సామాజిక వర్గానికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా రాష్ట్రంలో కురుమ కార్పొరేషన్ ఏర్పాటు



అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లగా ఆగస్టు 15వ తేదీలోపు కురుమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చినట్లు ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల అయిలయ్య గారు తెలిపారు. ఈ నిర్ణయం కురుమ సామాజిక వర్గం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఆకాంక్షకు నెరవేర్పుగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీ పట్ల కురుమ సమాజంలో ఆనందం వ్యక్తమవుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యావత్ కురుమ కులస్తుల తరఫున ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల అయిలయ్య గారు, కురుమ సంఘం రాష్ట్ర చైర్మన్ శ్రీ ఎగ్గే మల్లేశం గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కురుమల సంక్షేమం, సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా ఆ వర్గానికి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేరువయ్యే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 7,437 పోలీసు ఉద్యోగాలకు గ్రీన్ సిగ్నల్

పోలీసు, ఎస్పీఎఫ్, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లో 7,437 పోస్టులకు నోటిఫికేషన.




.పోలీస్ శాఖలో 5,000, ఎస్పీఎఫ్‌లో 1,424, అగ్నిమాపక శాఖలో 790, జైళ్ల శాఖలో 223 పోస్టులు.
.మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యం... పలు విభాగాల్లో మూడో వంతు వరకు రిజర్వేషన్
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

నాగార్జునసాగర్ శాసనసభ్యులు శ్రీ కుందూరు జైవీర్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.
ఎన్నో సంవత్సరాలుగా సూరేపల్లి, చుట్టుపక్కల గ్రామాలైన ప్రజలు ఎదురుచూస్తున్న సూరేపల్లి -- హైదరాబాద్ మరియు హైదరాబాద్ -- సూరేపల్లి బస్సు సౌకర్యాన్ని ప్రభుత్వ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయించినందుకు మీకు మా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ బస్సు సౌకర్యం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు, రోగులు మరియు సాధారణ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగనుంది. మా ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చి, ప్రజా సంక్షేమానికి మీ నిబద్ధతను మరోసారి చాటిచెప్పారు. మీ సేవలకు మా ప్రాంత ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.
ధన్యవాదాలతో,
సూరేపల్లి మరియు పరిసర గ్రామాల ప్రజలు










ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,గుర్రంపోడు మండలంలో,మోసంగి గ్రామం నందు"గ్రామీణ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించుటకు నూతన బస్సు సర్వీసులును ప్రారంభోత్సవం"కార్యక్రమంలో గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మహిళలు,మాజీ ప్రజాప్రతినిధులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మరియు మండల నాయకులతో పాటు కలిసి హాజరై సంతోష్ నగర్ లో బయలుదేరి మల్లేపల్లి,అంగడిపేట,గుడిపల్లి,కేశంనేనిపల్లి, ఘనిపల్లి, తెరటిగూడెం,,చేపూరు మీదుగా మోసంగి వచ్చి,నైట్ హాల్ట్ చేసి మరల తిరుగు ప్రయాణం సంతోష్ నగర్.సంతోష్ నగర్ లో బయలుదేరి మల్లేపల్లి,అంగడిపేట, హాలియా మీదుగా సూరపల్లి వచ్చి,నైట్ హాల్టు చేసి తిరుగు ప్రయాణం సంతోష్ నగర్.జూనూతల నుండి గుర్రంపోడు వరకు నూతన బస్సు సర్వీసులును ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు

పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్నేహశీలి మృదుస్వభావి మిత్రులు నా సోదర సమానులు పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్
శ్రీ గంగం నరసింహ రెడ్డి అన్నగారికి నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

మీ.. సిలివేరు అనిల్
యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు







# కమిటీ చైర్మన్‌గా ఏనగండ్ల సుధాకర్‌కు నియామకం - పత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు.


వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఆత్మా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లాక్ ఫార్మర్స్ అడ్వైజరీ కమిటీ (దీక్షాజ) చైర్మన్‌గా యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఏనగండ్ల సుధాకర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు ఏనగండ్ల సుధాకర్‌కు నియామక పత్రాన్ని అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏనగండ్ల







సుధాకర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఆత్మా బ్లాక్ ఫార్మర్స్ అడ్వైజరీ కమిటీ (దీక్షాజ) చైర్మన్‌గా అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ, రైతులకు వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం చేరవేయడంతో పాటు ప్రభుత్వ వ్యవసాయ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.






# ఆర్టీసీ గ్యారేజ్ లో కృష్ణయ్య చేసిన సేవలు మరువలేనివి

-పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన గ్యారేజ్ కార్మికులు-





మిర్యాలగూడ,అన్వేషనేత్రం :

టీ.జి.ఎస్.ఆర్.టి.సి లో గత 36 సంవత్సరాలు గా సూర్యాపేట,కోదాడ,దేవరకొండ, మిర్యాలగూడ ఆర్. టి.సి డిపో లలోలీడింగ్ మెకానిక్ గా, సూపర్వైజర్ గా రాగోజు కృష్ణయ్య విధులు నిర్వహించి శుక్రవారం మిర్యాలగూడ ఆర్. టి సి గ్యారేజ్ లో తోటి ఉద్యోగుల అభినందనల తో అందరి చేత విశిష్ట మన్నాలను పొంది కుటుంబ ఉన్నతికి తల్లి లాంటి ఆర్టీసీ పురోభివృద్ధికి నిరంతరం శ్రమించి ఎందరికో ఆదర్శంగా నిలిచి తోటి ఆర్టీసీ కార్మికులతో కలిసి ఉద్యోగ వి రమణ సన్మాన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా డిపో మేనేజర్ రామ్మోహన్ రావు, గ్యారేజ్ ఇంచార్జి యాదగిరి పాల్గొని మాట్లాడుతూ 36 సంవత్సరాలుగా ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ ఏనాడు ఎలాంటి తప్పిదం లేకుండా అందర్నీ కలుపుకొంటూ తన పని తాను చేసుకుంటూ సహచర ఉద్యోగులతో కలిసిమెలిసి పనిచేసేవాడన్నారు.కృష్ణయ్య మృదుస్వభావి అని, తాను ఎక్కడ ఉన్నా ఆర్టీసీ కార్మికులకు అందుబాటులో ఉంటూ సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు.కృష్ణయ్య మాట్లాడతూ ఆర్టీసీ చెట్టు లాంటిదని చెట్టు ఏ విధంగా నీడనిస్తుందో కార్మికులకు డిపో చెట్టు లాంటిదని వారన్నారు. అనంతరం ఆర్టీసీ కార్మికులతో కలిసి కృష్ణయ్య అనిత దంపతులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి హృదయపూర్వక పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ గ్యారేజ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల వ్యాధులపై అప్రమత్తం కావాలి..

ప్రజలకు ఆరోగ్య శాఖ సూచనలు

ఫ్రైడే డ్రైడే కార్యక్రమంతో దోమల నివారణకు విస్తృత చర్యలు




మణుగూరు, జూలై 31: (అన్వేషనేత్రం)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం, వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం-మణుగూరు ఆధ్వర్యంలో శుక్రవారం పరిధిలోని అన్ని గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బుగ్గ గ్రామంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి గృహ సందర్శనలు నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఇళ్లలో మరియు పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉన్న కంటైనర్లను పరిశీలించారు. లార్వా గుర్తించిన చోట వాటిని తొలగించి, నిల్వ నీటి ప్రాంతాల్లో యాంటీ లార్వా మందును పిచికారీ చేశారు.వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిశుభ్రమైన తాగునీటిని మాత్రమే వినియోగించాలని, దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.అనంతరం గ్రామంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించి, ప్రజలను పరీక్షించి అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, కృష్ణ, సుజాత, కౌసల్య, మీనా పాల్గొన్నారు. ప్రజలంతా పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్య శాఖ సూచనలు తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# సింగరేణి సామాజిక బాధ్యతలో మరో ముందడుగు

400 మీటర్ల వాకింగ్ ట్రాక్‌ను ప్రారంభించిన కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలెం రాజు

కొత్తగూడెం జూలై 31(అన్వేషనేత్రం):కొత్తగూడెం పట్టణంలోని రామవరం గణేష్ చమన్ వద్ద సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో నిర్మించిన 400 మీటర్ల వాకింగ్ ట్రాక్ ను జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సింగరేణి సంస్థ ఈ వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేసిందన్నారు. ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడంలో నిత్య నడక (వాకింగ్) కీలక పాత్ర పోషిస్తుందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు అన్నారు.ఈ ట్రాక్ ద్వారా ఉదయం, సాయంత్రం వేళల్లో స్థానిక ప్రజలు, యువత, మహిళలు, వృద్ధులు నిత్యం వాకింగ్ చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాల కల్పనలో సింగరేణి ఎల్లప్పుడూ ముందుంటుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో జీఎం తో పాటు , వికెసీఎం ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహారావు , ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు , ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ,ఎస్వో టు జీఎం ఎం. గోవిందరావు , సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు , ఏజీఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ, కె. రాజారాం , ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ , డిజిఎం (ఈఎం) ఏరియా వర్క్ షాప్ క్రిస్టోఫర్ , ఇతర విభాగ అధికారులు, సింగరేణి ఉద్యోగులు, స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాయన్ పల్లి వంతెన పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక చొరవ

## రూ.2.30 కోట్ల అంచనాతో ప్రభుత్వానికి ప్రతిపాదన -- నిధుల మంజూరుకు నిరంతర ప్రయత్నాలు

రాయన్ పల్లి వంతెన వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు
ఇది ఏడు గ్రామాలకు సంబంధించిన సమస్య కాబట్టి రైతులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా డాక్టర్ మైనాంపల్లి రోహిత్ మెదక్ ఎమ్మెల్యే గారు ఎప్పటికప్పుడు దీనిపైన సమీక్ష





నిర్వహిస్తున్నారువర్షాకాలంలో ప్రజల భద్రతే లక్ష్యం -- అధికారులకు ఎమ్మెల్యే రోహిత్ రావు కీలక సూచనలు

మెదక్, జూలై 31: మెదక్ మండలంలోని రైన్‌పల్లి గ్రామ వంతెన గత ఏడాది కురిసిన భారీ వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతినడంతో గ్రామ ప్రజలు, రైతులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో విస్తృతంగా చర్చలు జరిపారు.వంతెన పునర్నిర్మాణానికి సంబంధించి రూ.2.30 కోట్ల అంచనా వ్యయాన్ని సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనకు త్వరితగతిన ఆమోదం లభించేలా తాను నిరంతరం సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ నిధుల మంజూరు కోసం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇరిగేషన్ శాఖ అధికారులు, తహసీల్దార్‌తో మాట్లాడిన ఎమ్మెల్యే, కొత్త వంతెన నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైతే తాత్కాలిక మరమ్మతులు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు, రక్షణ కంచెలు ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.రాష్ట్ర ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్‌తో కూడా ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రత్యేకంగా మాట్లాడి రైన్‌పల్లి వంతెన ప్రస్తుత పరిస్థితిని వివరించి, ఈ పనులకు అత్యవసర ప్రాధాన్యత ఇచ్చి నిధుల విడుదల వేగవంతం చేయాలని కోరారు.అదేవిధంగా మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని వంతెనలు, కాలువలు, వాగులు, చెరువుల పరిస్థితిని సమీక్షించి, వర్షాకాలంలో ప్రమాదం ఏర్పడే అవకాశమున్న ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు.వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించి ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. ఆయన రైన్‌పల్లి వంతెన పునర్నిర్మాణం త్వరితగతిన ప్రారంభమయ్యేలా ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులను సాధించేందుకు తన ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి,

ప్రజల మనిషి, నిరాడంబర నాయకుడు,
నర్సంపేట మాజీ ఎమ్మెల్యే శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారి మరణం
తెలంగాణ సమాజానికి తీరని లోటు.
ప్రజాసేవనే పరమావధిగా భావించి,
నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేసిన
ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయి.
ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ,
వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.
అశ్రునివాళి
మేడి పాపయ్య మాదిగ వీ॰రూ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు.
దళిత రత్న కేదాసి మోహన్ మాదిగ రాష్ట్ర అధ్యక్షులు




# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి బిక్షమయ్య చారి గారి పార్థివదేహానికి నివాళులు అర్పించిన ఘా.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్????





నాగార్జునసాగర్ నియోజకవర్గం

తిరుమలగిరి సాగర్ మండలం చిల్కాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి బిక్షమయ్య చారి గారు అనారోగ్యంతో మరణించినారు అట్టి విషయం గ్రామ పెద్దల ద్వారా తెలుసుకొని గ్రామానికి వెళ్ళి పార్థివదేవానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఈ సందర్భంగా గ్రామానికి వారు చేసిన సేవలు, వారి నిస్వార్థమైన వారి వ్యక్తిత్వాన్ని గుర్తుచేసుకున్నారు ఘా.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ గారువారితో పాటు గ్రామ సర్పంచ్, నాయకులు, పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షలు అందించాలి.....

కాంగ్రెస్ చేవెళ్ల డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలి........

కోదాడలో ఎమ్మార్పీఎస్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం.....

మాదిగ ఉద్యమకారులకు పింఛన్లు, సంక్షేమ పథకాలు అమలు చేయాలి.....





కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా ప్రతి దళితుడికి అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా రూ.12 లక్షల చొప్పున ఆర్థిక సాయం తక్షణమే అందించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ గారు మరియు రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ గారి పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ, జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ లు డిమాండ్ చేశారు. శనివారం కోదాడ పట్టణంలో నియోజకవర్గ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ జిల్లా ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఎస్సీ కార్పొరేషన్ నిధుల్లో వేల కోట్ల రూపాయలు పక్కదారి పట్టాయని, అసలు ఈ కార్పొరేషన్ ద్వారా ఎంతమంది దళితులకు లబ్ధి చేకూర్చారో ప్రభుత్వం బహిరంగ పరచాలని డిమాండ్ చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు పేరుతో దళితులను తీవ్రంగా మోసం చేసిందన్నారు. ప్రస్తుత కాలంలో రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం ఏమాత్రం సాధ్యం కాదని, ఆ మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. గత 32 ఏళ్లుగా ఏబీసీడీ వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేసి జైలుపాలైన, అమరులైన ఉద్యమకారుల కుటుంబాలకు పింఛన్, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు

కనుక జానయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు విజయభాస్కర్, రాష్ట్ర కార్యదర్శి మిద్దె వెంకన్న, ముక్కంటి, పెదమర్తి వెంకట్,కడప పెంటయ్య, బల్లుగు హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగాల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వర రావు,కష్టాల సైదులు, రవీందర్, జిల్లా నాయకులు పోలంపల్లి శ్రీను, మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్, కొత్తపల్లి శ్రీను .వినోద్, లింగయ్య, మహేష్, పిడమర్తి లింగయ్య, సైదులు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.....

## ప్రభుత్వ పథకాల ప్రచారంలో విశిష్ట సేవలు.. యాదన్నకు ఘన సన్మానం






**నల్లగొండ, జులై 31 (అన్వేషనేత్రం ప్రతినిధి ):**

ప్రభుత్వ పథకాల ప్రచారంలో విశిష్ట సేవలు అందించిన జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ రికార్డు సహాయకుడు యాదన్నను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అభినందించారు. సమాచార శాఖ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో సుదీర్ఘకాలం విశేష సేవలందించిన యాదన్న అభినందనీయుడని పేర్కొన్నారు. శుక్రవారం పదవీ విరమణ పొందిన యాదన్నను జిల్లా కలెక్టర్ తన కార్యాలయంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. యాదన్న పదవీ విరమణ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది, వివిధ మాధ్యమాల ప్రతినిధులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు సమాచార శాఖలో యాదన్న అందించిన సేవలను కొనియాడుతూ, విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది భీమేష్ కుమార్, మల్లేష్, రాకేష్, రేణుక, పర్వీన్, సహదేవ్‌తో పాటు సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల సమాచార శాఖ సిబ్బంది, మాధ్యమాల ప్రతినిధులు పాల్గొని యాదన్న దంపతులను సత్కరించారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జానపద గీతాలతో సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రేక్షకులను అలరించారు.

## తక్షణమే 8వేల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలి.. మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై: 31 ( అన్వేషనేత్రం ):**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య గారి పిలుపు మేరకు ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీసీ విద్యార్థి జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ వీరబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో 8,000 కోట్ల పెండింగ్ బకాయిలు విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు . ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల స్కాలర్షిప్ రాక చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని వీరబోయిన లింగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రాజబోయిన సుమన్, ప్రధాన కార్యదర్శి పరాల సాయి, గణేష్. శివ చరణ్. తదితర విద్యార్థులు పెద్ద ఎత్తున, పాల్గొన్నారు.

## రెండు రోజుల పాటు నల్లగొండ జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటన

నల్లగొండ, జూలై 31 (అన్వేషనేత్రం ప్రతినిధి): రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగస్టు 1, 2 తేదీల్లో రెండు రోజుల పాటు నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా ఆగస్టు 1 (శనివారం)న నల్లగొండ నియోజకవర్గంలోని తిప్పర్తి మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకోనున్నారు. అనంతరం జిల్లా ఉన్నతాధికారులతో సమావేశమై జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్ష నిర్వహించనున్నారు. ఆగస్టు 2 (ఆదివారం)న నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించనున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించడంతో పాటు వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేయనున్నారు. ఈ రెండు రోజుల పర్యటనలో అభివృద్ధి పనుల నాణ్యత, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల సమర్థ అమలుపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.



# భావితరాల నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యం: ఎమ్మెల్యే బాలు నాయక్

**నల్లగొండ/దేవరకొండ, జూలై 31 (అన్వేషణ నేత్రం ప్రతినిధి):**





విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, వారి సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ పొందిన శ్రీ చేరిపల్లి శ్రీనివాసులు గారి సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సుదీర్ఘ సేవా కాలంలో వేలాది మంది విద్యార్థులకు విద్యాబోధన చేసి, వారి జీవితాలకు బలమైన పునాది వేసిన శ్రీనివాసులు గారి సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, భావితరాలను తీర్చిదిద్దే గొప్ప బాధ్యత అని పేర్కొన్నారు. దేవరకొండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల, ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేసేందుకు పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. పదవీ విరమణ పొందిన శ్రీ చేరిపల్లి శ్రీనివాసులు గారికి, వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం కూడా తన అనుభవాన్ని సమాజానికి ఉపయోగపడేలా పంచుతూ సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ-వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, దేవరకొండ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చేరిపల్లి బాలరాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలకు పేటెంట్లే ప్రోత్సాహం: ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్







**నల్లగొండ, జులై 31 (అన్వేషనేత్రం ప్రతినిధి)**

: పేటెంట్‌లపై సమగ్ర అవగాహన పెంపొందించుకుని అధ్యాపకులు, విద్యార్థులు సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్ పిలుపునిచ్చారు. కళాశాలలో శుక్రవారం రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో తొలి పేటెంట్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1790 జూలై 31న అమెరికాలో పొటాష్ తయారీ విధానాన్ని ఆవిష్కరించిన సామ్యూల్ హ్యాప్కిన్స్‌కు తొలి పేటెంట్ మంజూరైందని తెలిపారు. ఆ పేటెంట్‌పై అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ వాషింగ్టన్ స్వయంగా సంతకం చేయడం చారిత్రక విశేషమని గుర్తుచేశారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ అంతటి శ్రీనివాసులు మాట్లాడుతూ పొటాష్ ఆవిష్కరణ పారిశ్రామిక రసాయన శాస్త్ర చరిత్రలో ఒక కీలక మైలురాయిగా నిలిచిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న వినూత్న ఆవిష్కరణలు, వాటి ద్వారా సమాజంలో వస్తున్న మార్పులను అధ్యాపకులు, విద్యార్థులు నిరంతరం తెలుసుకుంటూ పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్, అధ్యాపకులు డాక్టర్ అనిల్ బొజ్జ, డాక్టర్ అనిల్ అబ్రహాం, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద ఆర్యవైశ్యులకు ఆర్థిక సహాయం అందించిన మాడుగుల నవీన్ కుమార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై: 31 (అన్వేషనేత్రం):**

సూర్యాపేట పట్టణానికి చెందిన పేద ఆర్యవైశ్యులకు సూర్యాపేట పట్టణ యువజన విభాగం అధ్యక్షులు మాడుగుల నవీన్ కుమార్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్ లో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న మిట్ట లక్ష్మీతోపాటు చదువులో రాణిస్తూ ఆర్థికంగా వెనుకబడి ఉన్న కందిబండ అనిల్ కుమార్, బుస్సా జ్ఞాన సాయి, బుద్ధ శరత్ కుమార్ ,కొండూరు రవి లకు విద్య వైద్యం నిమిత్తం 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఆర్యవైశ్యులకు ప్రోత్సాహం అందించుటకు సూర్యాపేట పట్టణ యువజన



సంఘం ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బేలిదే శ్రీనివాసులు, గౌరవ సలహాదారులు ఉప్పల సత్యనారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమ ప్రవీణ్ పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం కార్యదర్శి బోనాల నాగరాజు కోశాధికారి బచ్చు జగన్ ఉపాధ్యక్షులు పాలవరపు శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శి లు ఉప్పల రాజశేఖర్ , ఉప్పల రాజేష్, సోమశేఖర్, మొరిశెట్టి నాగరాజు, వంగవీటి కిరణ్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల ముందడుగు...

**900 విత్తన గోళాల తయారీ**

**విద్యార్థుల విత్తన గోళాలకు అటవీ శాఖకు అధికారులు అందజేత**

**అడవుల పెంపకమే లక్ష్యంగా విద్యార్థుల వినూత్న కార్యక్రమం**



**మణుగూరు, జూలై 31 (అన్వేషనేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం, పర్యావరణ పరిరక్షణ, అడవుల పెంపకంపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు మణుగూరులోని ఆదర్శ గిరిజన ఉన్నత పాఠశాలలో విత్తన గోళాల తయారీ కార్యక్రమం నిర్వహించారు. భద్రాచలం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఉప సంచాలకురాలు చందన ఆదేశాల మేరకు ఈ నెల 23న ఎనిమిదో, తొమ్మిదో తరగతి విద్యార్థులు మొత్తం 900 విత్తన గోళాలను తయారు చేశారు. ఈ సందర్భంగా మణుగూరు అటవీ శాఖ పరిధి అధికారి ఉపేందర్ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు తయారు చేసిన విత్తన గోళాలను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రకృతి పరిరక్షణ కోసం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. అలాగే అడవుల పెంపకం, ప్రకృతి సంరక్షణ యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుంజా మహాలక్ష్మి, సీనియర్,ఉపాధ్యాయురాలు ఐ. రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నాగుల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 154 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియా

మణుగూరు, జూలై 31 (అన్వేషనేత్రం): మణుగూరు ఏరియా జూలై నెలలో బొగ్గు ఉత్పత్తిలో 154 శాతం లక్ష్యసాధన చేసి విశేష ప్రగతి నమోదు చేసింది. ఈ విషయాన్ని శుక్రవారం మణుగూరులోని ఏరియా ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ వెల్లడించారు. జూలై నెలలో 6 లక్షల 48 వేల 500 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 10 లక్షల 1,059 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి 154 శాతం లక్ష్యసాధన చేసినట్లు తెలిపారు. అలాగే ఏప్రిల్ 1 నుంచి జూలై 31 వరకు 32 లక్షల 11 వేల టన్నుల లక్ష్యానికి గాను 42 లక్షల 41 వేల 735 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 132 శాతం ప్రగతి సాధించినట్లు వివరించారు. రవాణా విషయంలోనూ మణుగూరు ఏరియా విశేష ఫలితాలు సాధించిందన్నారు. జూలై నెలలో 10 లక్షల 1,059 టన్నుల బొగ్గును రవాణా




చేయగా, ఏప్రిల్ 1 నుంచి జూలై 31 వరకు మొత్తం 43 లక్షల 3 వేల 844 టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు తెలిపారు.ఓవర్‌బర్డెన్ తొలగింపు పనుల్లో జూలై నెలలో 9 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 7 లక్షల 56 వేల క్యూబిక్ మీటర్లు తొలగించి 84 శాతం సాధించామని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి జూలై 31 వరకు 44 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 34 లక్షల 12 వేల క్యూబిక్ మీటర్లు తొలగించి 78 శాతం ప్రగతి నమోదు చేసినట్లు చెప్పారు. పదవీ విరమణ, వైద్య కారణాలతో ఉద్యోగ విరమణ, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు సంబంధించిన వివిధ ఆర్థిక ప్రయోజనాల చెల్లింపులు జూలై నెలలో పూర్తిచేసినట్లు తెలిపారు. అలాగే వైద్య ఆరోగ్య పథకం కార్డుల జారీ, కార్డుల పునరుద్ధరణ, కొత్త సభ్యత్వ కార్డుల పంపిణీ, కారుణ్య నియామకాలు, వైద్య పరీక్షలు, పదోన్నతులు తదితర పరిపాలనా కార్యక్రమాలను కూడా విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్ఓ టు జీఎం డి. వెంకట రామారావు, ఏజీఎం (ఐఈడి) సిహెచ్. రాంబాబు, ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేష్, ఏరియా ఇంజినీర్ వి. మధన్ నాయక్, పీఓ పీకేఓసీ బి. శ్రీనివాస చారి, డీజీఎం (ఈ అండ్ ఎం) టి. శ్రీకాంత్, డీజీఎం (సివిల్) జి. శివ ప్రసాద్, డిప్యూటీ ముఖ్య వైద్య అధికారి డాక్టర్ జ్యోతిర్మయి, పర్యావరణ అధికారి జె. శ్రీనివాస్ రావు, ఫైనాన్స్ మేనేజర్ పి. రమేష్, డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ బి. శ్యామ్ ప్రసాద్, ముద్రిత, దృశ్య మాధ్యమాల ప్రతినిధులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక




# వన్డే ఫార్మాట్‌లో గిల్ మళ్లీ నంబర్ 1

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత టెస్ట్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అదరగొట్టాడు. ఈ నెలలో ఇంగ్లండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో రెండు హాఫ్ సెంచరీలు సాధించిన గిల్.. ఒక స్థానం మెరుగుపరుచుకుని మళ్లీ నంబర్ 1 స్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం గిల్ ఖాతాలో 801 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. 794 పాయింట్లతో న్యూజిలాండ్ ఆటగాడు డారిల్ మిచెల్ రెండో స్థానానికి పడిపోయాడు. భారత స్టార్లు విరాట్ కోహ్లీ (767), రోహిత్ శర్మ (758) వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్ విషయానికి వస్తే 15 ఏళ్ల బిహార్ కుర్రాడు వైభవ్ సూర్యవంశీ అద్భుతం చేశాడు. జింబాబ్వేతో జరిగిన మూడు టీ20ల సిరీస్‌లో అద్భుతంగా రాణించి 151 పరుగులు చేయడమే కాకుండా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును గెలుచుకున్నాడు. ఈ ప్రదర్శనతో ఏకంగా 230 స్థానాలు ఎగబాకిన వైభవ్, ప్రస్తుతం 536 రేటింగ్ పాయింట్లతో 48వ స్థానంలో నిలిచినట్లు న్యూస్18 ఇంగ్లీష్ కథనం పేర్కొంది. మరో భారత ఆటగాడు ఇషాన్ కిషన్ 910 పాయింట్లతో టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. జింబాబ్వేపై 60 పరుగులతో అజేయంగా నిలిచిన భారత వైస్ కెప్టెన్ తిలక్ వర్మ రెండు స్థానాలు పైకి ఎగబాకి ఆరో స్థానానికి చేరుకోగా, నిరాశపరిచిన అభిషేక్ శర్మ ఒక స్థానం కోల్పోయి మూడో స్థానానికి పడిపోయాడు. టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో అజేయంగా అర్ధశతకం సాధించిన పాకిస్థాన్ కొత్త కెప్టెన్ బాబర్ ఆజం నాలుగు స్థానాలు మెరుగుపరుచుకున్నాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో పాక్ బౌలర్ మహ్మద్ అబ్బాస్ తొమ్మిది స్థానాలు ఎగబాకి 17వ స్థానానికి చేరుకోగా, వెస్టిండీస్ పేసర్ జేడెన్ సీల్స్ ఐదు స్థానాలు మెరుగుపరుచుకుని 24వ ర్యాంకుకు చేరుకున్నాడు. విండీస్ బౌలర్ షమర్ జోసెఫ్ ఆరు స్థానాలు కిందకు పడిపోయాడు. టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో జింబాబ్వే ఫాస్ట్ బౌలర్ బ్లెస్సింగ్ ముజరబానీ 10 స్థానాలు ఎగబాకి 26వ స్థానానికి చేరుకున్నాడు. అయితే, భారత బౌలర్లు వరుణ్ చక్రవర్తి (మూడు స్థానాలు), జస్ప్రీత్ బుమ్రా (ఐదు స్థానాలు), అర్షదీప్ సింగ్ (ఎనిమిది స్థానాలు) తమ ర్యాంకులను కోల్పోయారు.





# సత్తా చాటిన హర్జిందర్ కౌర్, గుల్వీర్ సింగ్


కామన్వెల్త్ క్రీడల్లో హర్జిందర్ కౌర్, గుల్వీర్ సింగ్ రజతం గెలుచుకున్నారు. భారత బాక్సర్లు ముందంజ వేసి, మరిన్ని పతకాలను ఖాయం చేసుకున్నారు. గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్‌లో ఆరవ రోజు భారత క్రీడాకారులు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ప్రతికూల పరిస్థితులను అధిగమించి వెయిట్‌లిఫ్టర్ హర్జిందర్ కౌర్, లాంగ్-డిస్టెన్స్ రన్నర్ గుల్వీర్ సింగ్ దేశానికి రెండు అత్యుత్తమ రజత పతకాలను అందించారు. అదే సమయంలో ముగ్గురు భారత బాక్సర్లు సెమీఫైనల్స్‌లోకి అడుగుపెట్టి, భారత్‌కు మరో మూడు పతకాలను ఖాయం చేశారు. మహిళల 69 కేజీల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో 5 అడుగుల 3 అంగుళాల ఎత్తు ఉన్న హర్జిందర్ కౌర్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ ప్రదర్శనను నమోదు చేసింది. ఆమె స్నాచ్ విభాగంలో ముందుగా 99 కేజీలు ఎత్తి ఆ తర్వాత దానిని 101 కేజీలకు మెరుగుపరుచుకుంది. క్లీన్ అండ్ జెర్క్‌లో కూడా 123 కేజీలు, 126 కేజీలు ఎత్తి గేమ్స్ రికార్డులను బద్దలు కొట్టింది. మొత్తంగా 227 కేజీల బరువును విజయవంతంగా ఎత్తి, భారత్‌కు వెయిట్‌లిఫ్టింగ్‌లో ఏడవ పతకాన్ని అందించింది. అయితే, కెనడాకు చెందిన షార్లెట్ సిమోనో మొత్తం 240 కేజీల బరువును ఎత్తి ఆధిపత్యం చెలాయించి స్వర్ణం గెలుచుకుంది. పురుషుల 10,000 మీటర్ల పరుగు పందెంలో ఆసియా క్రీడల కాంస్య పతక విజేత గుల్వీర్ సింగ్ సంచలనం సృష్టించాడు. భారీ వర్షం, ట్రాక్ నిండా నీరు ఉన్నప్పటికీ అద్భుతమైన పోరాట పటిమ కనబరిచాడు. 27 నిమిషాల 49.78 సెకన్ల వ్యవధిలో రేసును పూర్తి చేసి, స్వర్ణ పతక విజేత క్రై రాబిన్సన్ (27:48.93) కంటే కేవలం 0.85 సెకన్ల వెనుకంజలో నిలిచి రజత పతకం సాధించాడు. కామన్వెల్త్ గేమ్స్‌లో ఈ ఈవెంట్‌లో పతకం సాధించిన తొలి భారతీయుడిగా గుల్వీర్ సింగ్ సరికొత్త చరిత్రను లిఖించాడు. మహిళల 60 కేజీల విభాగంలో ఆసియా ఛాంపియన్ ప్రియా ఘంఘాస్ ఆతిథ్య క్రీడాకారిణి నియామ్ మిచెల్‌పై 4-1 తేడాతో అద్భుతమైన కమ్‌బ్యాక్ విజయాన్ని సాధించింది. 54 కేజీల విభాగంలో ప్రీతి పవార్ 5-0 తేడాతో నికోల్ క్లైడ్‌ను, పురుషుల 55 కేజీల విభాగంలో జదుమణి సింగ్ జాంబియా బాక్సర్‌ను మట్టికరిపించి సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లారు. దీని ద్వారా భారత్‌కు కనీసం 3 పతకాలు ఖరారయ్యాయి. క్వార్టర్ ఫైనల్స్‌లో పర్వీన్ హుడా (2-3), కపిల్ పోఖారియా (90 కేజీలు) తీవ్రంగా పోరాడి ఓటమి పాలయ్యారు.

# దులీప్ ట్రోఫీ 2026
## ఈస్ట్ జోన్ జట్టు ప్రకటన

భారత ప్రతిష్టాత్మక దేశీయ క్రికెట్ టోర్నీమెంట్ అయిన దులీప్ ట్రోఫీ 2026 కోసం ఈస్ట్ జోన్ జట్టును ప్రకటించారు. యువ ఆటగాళ్లతో కూడిన ఈ జట్టుకు వికెట్ కీపర్-బ్యాటర్ ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా వ్యవహరించగా.. 15 ఏళ్ల యువ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ వైస్ కెప్టెన్‌గా నియమితులయ్యారు. చిన్న వయసులోనే ఇలాంటి కీలక బాధ్యతను స్వీకరించడం.. మరో పాత్రలో తనను తాను నిరూపించుకోవడానికి వైభవ్ సూర్యవంశీకి ఓ అవకాశంగా నిలుస్తుంది. గత సంవత్సరం ప్రకటించిన తూర్పు జోన్ జట్టుకు ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా ఎంపిక కాగా.. అతడికి ఇంతకు ముందు కూడా కెప్టెన్ గా చేసిన అనుభవం కూడా ఉంది. గతేడాది ఇషాన్ కిషన్ ఫైనల్‌లో హర్యానాను 69 పరుగుల భారీ తేడాతో ఓడించి.. జార్ఖండ్‌కు వారి మొదటి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టైటిల్‌ను అందించాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక




# రెండు భాగాలుగా అల్లు,అట్లీల రాకా మూవీ

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్-వరల్డ్ ప్రాజెక్ట్ 'రాకా' సినిమాకు సంబంధించి ఓ సరికొత్త వార్త ఫిలింనగర్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. అనౌన్స్‌మెంట్‌తోనే భారీ అంచనాలను రేకెత్తించిన ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. మీడియా కథనాల ప్రకారం, 'రాకా' చిత్రాన్ని మేకర్స్ సింగిల్ పార్ట్‌గా కాకుండా రెండు భారీ భాగాలుగా తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈ రెండు భాగాలను కలిపి ఏకంగా రూ.1000 కోట్ల భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ రెండు భాగాలలోనూ ఇద్దరు స్టార్ హీరోయిన్లు అలరించనున్నారు.



# ఆదర్శకుటుంబం నుంచి సంపూర్ణ పాత్ర పరిచయం

విక్టరీ వెంకటేష్ దగ్గుబాటి, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' నుంచి చిత్రబృందం మరో ఆసక్తికర గ్లింప్స్‌ను విడుదల చేసింది. రోజుకో కొత్త వీడియోతో సినిమా ప్రచారాన్ని వేగవంతం చేస్తున్న మేకర్స్, తాజాగా ఈ చిత్రంలో వెంకటేష్ కూతురిగా, చిట్టిబాబు గారాలపట్టిగా నటిస్తున్న సంపూర్ణ (యువినా పార్థవి) పాత్రను పరిచయం చేశారు. పరిచయమైన ప్రతి ఒక్కరితో ప్రేమలో పడే జెన్‌జీ కూతురి పాత్రలో సంపూర్ణ కనిపించబోతుంది. ఇక త్రివిక్రమ్ మార్క్ సంభాషణలు, వినోదాత్మక ఘట్టాలతో నిండిన ఈ వీడియో సోషల్ మీడియాలో సినీ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంలో నారా రోహిత్, నివేతా పేతురాజ్, రావు రమేష్, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 2, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.



# పెళ్లిచూపులు మూవీకి పదేళ్లు

### దర్శకుడిగా తరుణ్ భాస్కర్‌కు హిట్

నటులుగా విజయ్ దేవరకొండ, రీతూవర్మలకు గుర్తింపు తెలుగు సినీ పరిశ్రమలో చిన్న సినిమాగా విడుదలై సంచలన విజయాన్ని అందుకున్న 'పెళ్లిచూపులు' విడుదలై జులై 29 పదేళ్లు పూర్తి చేసుకుంది. విజయ్ దేవరకొండ, రీతూ వర్మ జంటగా నటించిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 2016లో విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకోవడమే కాకుండా, తెలుగు సినిమా చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. దర్శకుడిగా తరుణ్ భాస్కర్ పరిచయమైన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత డి. సురేశ్ బాబు సమర్పణలో రాజ్ కందుకూరి, యష్ రంగినేని సంయుక్తంగా నిర్మించారు. సహజమైన కథనం, వినోదభరితమైన సంభాషణలు, కొత్త తరహా స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ సినిమా, అప్పటి వరకు పెద్దగా గుర్తింపు లేని పలువురు ప్రతిభావంతులకు కొత్త అవకాశాలు తెచ్చిపెట్టింది. 'పెళ్లిచూపులు' విజయ్ దేవరకొండ కెరీర్‌లో కీలక మలుపుగా నిలిచింది. సోలో హీరోగా ఆయనకు ఇది తొలి పెద్ద విజయం. సినిమాలో విజయ్ నటన, సహజమైన డైలాగ్ డెలివరీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా విజయంతో వరుస అవకాశాలు అందుకున్న విజయ్, ఆ తర్వాత 'అర్జున్ రెడ్డి', 'గీత గోవిందం' వంటి విజయాలతో స్టార్ హీరోగా ఎదిగారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన రీతూ వర్మ తన సహజమైన నటనతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో వరుస అవకాశాలు దక్కించుకుని ప్రముఖ కథానాయికగా గుర్తింపు పొందింది. ఇక దర్శకుడు తరుణ్ భాస్కర్ తొలి సినిమాతోనే తన ప్రత్యేక శైలిని నిరూపించుకున్నారు. 'పెళ్లిచూపులు' తర్వాత టాలీవుడ్‌లో క్రేజీ దర్శకుడిగా ఎదిగిన ఆయన, అనంతరం నటుడిగానూ తనదైన గుర్తింపు సంపాదించారు. బాక్సాఫీస్ దగ్గర మంచి విజయంతో పాటు విమర్శకుల ప్రశంసలు అందుకున్న 'పెళ్లిచూపులు' అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను కూడా సొంతం చేసుకుంది. ఈ చిత్రానికి రెండు జాతీయ చలనచిత్ర అవార్డులు లభించాయి. ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రంగా 'పెళ్లిచూపులు' జాతీయ పురస్కారం అందుకోగా, ఉత్తమ మాటల రచయితగా దర్శకుడు తరుణ్ భాస్కర్ నేషనల్ అవార్డు అందుకున్నారు. అలాగే 2016 సంవత్సరానికి గాను ఉత్తమ చిత్రం,

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434